


**ర్యాలీ నిర్వహిస్తున్న పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది, విద్యార్థులు**

# బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదు

**మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే:** బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదని పురపాలక సంఘం కమిషనర్ విశ్వనాథ్ అన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనపై ఆదివారం స్థానికంగా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. బహిర్భూమి కారణంగా క్రిమికీటకాలు ముసిరి ఆహార పదార్థాలపై వాలి రోగాలకు దారితీస్తాయన్నారు. దీన్ని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. లేని పక్షంలో అంటురోగాలు ప్రబలి ప్రాణాంతకంగా మారతాయని వివరించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని, చేతులు బాగా శుభ్రం చేసుకున్న తరువాతే భోజనం చేయాలన్నారు. దీనిపై ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది, పట్టణంలోని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.